# సింగిల్ పేజీ కథలు

## ఓదార్పు

"మధూ... ఎవరొచ్చారో చూడు" సారధి అంత ఉత్సాహంగా చెపుతుంటే 'ఎవరా' అని బైటికి వచ్చి చూసి గిర్రున వెనుతిరిగిపోయింది మాధవి.

చిన్నబోయిన ఆ వ్యక్తిని "రండాంటీ..మాధవికి మీ మీద ఇంకా కోపం తగ్గలేదనుకుంటా...నెమ్మది మీద తనే మాట్లాడుతుంది లెండి" అంటూ ఆహ్వానించాడు సారధి.

"ఫర్వాలేదు బాబూ. నేను తన మర్యాదలు ఆశించి రాలేదు. నీ దగ్గర మా అమ్మాయి ఎలా ఉంటుందా అని చూసిపోదామని వచ్చాను" పాలిపోయిన మొహంతో అంది ఇందిరమ్మ.

"మధూ! మీ అమ్మకి కాఫీ తెచ్చియ్యి"

"ఇక్కడ చెయ్యి ఖాళీ లేదు" పదునుగా వినిపించింది మాధవి కంఠం. దిగులుగా మారిపోయింది ఇందిరమ్మ మొహం.

"నేను తీసుకొస్తానంటీ!"

"వద్దు బాబూ, తనెలా ఉందో చూసిపోదామని వచ్చాను! నీలాంటి మంచి స్నేహితుడు దొరకడం దానదృష్టం!"

"ఇలా వచ్చే అవసరం ఇక పెట్టుకోవద్దని చెప్పండామెకి అయినా తను చీటికి మాటికీ ఈ ఇంటి గడప తొక్కితే తలుపులు మొహానే వెయ్యవలసి వస్తుంది" కోపంగా వినిపించింది మాధవి కంఠం.

ఆ మాటలు విని లేవబోతున్న ఇందిరమ్మను వారించాడు సారధి. "తన కోపం ఎంతసేపు ఉంటుందిలెండి, ఇప్పుడెలాగూ ఆఫీసు టైమవుతుంది, తనెలాగూ వెళ్లిపోతుంది. మీరు కాసేపు రెస్టు తీసుకుని వెళ్ళచ్చు"

ఆ మాటలు విని కూర్చుంది ఇందిరమ్మ.

అంతా రెడీ అయి బైటికొచ్చి మాధవి చెప్పింది "సారధీ..నేను ఆఫీసుకెళుతున్నా. వంట నీ వొక్కడికే వండాను. దానం చేసి కడుపు మాడ్చుకుంటావో, లేకపోతే ఆమెను పంపి నువ్వు తింటావో అది నీ ఇష్టం. కానీ ఒక్క మాట. ఇక్కడ ధర్మసత్రాలేవి లేవని చెప్పి వెళ్ళేస్తా"

'ధర్మసత్రాలు' అన్నమాట ఛెళ్లున కొట్టినట్టయింది ఇందిరమ్మకి.

"సారధీ... నిజంగా నేను తప్పు చేసానా?" అడగలేక అడగలేక అడిగింది ఇందిరమ్మ.


"ఈ విషయం గురించి మాట్లాడదామనే మిమ్మల్ని ప్పుడు ఉండమన్నానంటీ. ఒక్క నిముషం" అంటూ లోపలికెళ్లి ఫొటోలు తీసుకువచ్చాడు సారధి.

"ఇవి మీ మనవడి ఫొటోలాంటీ!"

ఆత్రంగా లాక్కుంది ఇందిరమ్మ. ఐదేళ్ల అంకిత్ రకరకాల పోజుల్లో ఉన్న ఫొటోలవి. "భలే ముద్దుగా ఉన్నాడు. ఇప్పుడేడీ?" ఆత్రంగా ఇల్లంతా కలయచూస్తూ అడిగింది ఇందిరమ్మ.

"స్కూలుకెళ్లాడు!"

"ఒక్కగానొక్క మనవడ్ని..చూసుకోలేకపోయాను!"




"అది మీరు చేసుకున్న ఖర్మ ఆంటీ!"

"బాబూ!" వేటగాడు వదిలిన బాణం సూటిగా గుండెల్లో నాటిన లేడిలా అయిపోయింది ఇందిరమ్మ.

"అవునాంటీ, మాధవి ఇప్పుడు ప్రవర్తించిన తీరులో తప్పేముంది? నేను తప్పు చేసానా అనడిగారు మీరు, ఘోరమైన పాపమే చేసారాంటీ?

అమ్మా..మా వారు ఇంకో అమ్మాయితో తిరుగుతున్నారు. బాబునసలు పట్టించుకోవట్లేదు. నేను తప్పు అని చెప్పినా ఆయన వినిపించుకోవట్లేదు. కొన్ని రోజులు నాకు నీ ఇంట్లో నీడనివ్వు. ఆ వ్యవధిలో ఆయన మారితే మంచినట్లు, లేకపోతే నా దోవ నేను చూసుకుంటాను', అని అడిగితే మీరేమన్నారు..?"

తనేమన్నదో గుర్తుకొచ్చింది ఇందిరమ్మకి. "నీ కష్టమేదో నువ్వు పడు. ఇంకా నాకు నీ తరువాత ఇద్దరాడపిల్లలున్నారు. నీ వల్ల వాళ్ల పెళ్లిళ్లు చెడిపోతే మిమ్మల్నందర్నీ పోషించడానికి ఇదేం ధర్మసత్రం కాదు!"

"అమ్మా..కాసింత చేయూత నివ్వలేవా, నేను చాలా కష్టంలో ఉన్నాను తాగుబోతు, తిరుగుబోతు మొగుడితో ఇక కష్టాలు పడలేను"

"నీ మొగుడ్ని నువ్వు తిప్పుకోలేకపోయావ్. మీకు మీకు మధ్య గొడవలేమున్నాయో? చేతనైతే నీ మొగుడ్ని మార్చుకో, ఈ ఇంట్లో ఉంచుకోవడం మాత్రం కుదరదు!"

"అదీ..అదీ మిగతా ఇద్దరాడపిల్లల గురించి కూడా నేనాలోచించుకోవాలి కదా బాబు? ఈ అమ్మాయి మొగుడ్నొదిలేసి మా ఇంట్లో ఉంటే మిగతా పిల్లల పెళ్లిళ్లు అవుతాయా?"

"తను కొన్ని రోజుల వ్యవధే కదా ఆంటీ అడిగింది. నోరు లేని పక్షులు, జంతువులు కూడా తమ పిల్లల్ని తమ నీడ కింద పొదువుకుని రక్షణ నిస్తాయి. కష్టమొచ్చినప్పుడే మనిషికి చెయ్యి అందించాల్సింది. అలా అందివ్వకపోగా, తనని ఎన్ని మాటలన్నారు?"

"మగవాడి మనసు చంచలం ఆంటీ, ఎప్పుడు నా దగ్గరగా ఉండేది అన్న అలుసు కొత్త రుచులు పొందాలని పక్క దోవలు పడతాడు. అది భార్యల తప్పెలా అవుతుందాంటీ? అయినా మాధవి భర్తకి ఎంత అపురూపమైన బహుమతినిచ్చింది. అదే అంకిత్‌కి జన్మనివ్వడం. ఆ పసివాడి ఆలన, పాలనలో భర్తను కాసింత నిర్లక్ష్యం చేసుండొచ్చు. అంతమాత్రాన అతను పక్కదోవలు పట్టాలా?"

"అవును బాబూ, నిజంగా నేనన్న మాటలకి ఇప్పుడు సిగ్గుపడుతున్నాను!" సిగ్గుగా అంది ఇందిరమ్మ.

"సిగ్గు పడడం పరిష్కారం కాదాంటీ? కష్టాల్లో ఉన్నప్పుడు బిడ్డలకు చేయూతనివ్వడం ముఖ్యం. మాధవి బైటకొచ్చి మంచిపని చేసింది. ఆమె భర్త ఆమె విలువను తెలుసుకున్నాడు. తను చేసే పని తప్పని తెలుసుకున్నాడు. అదే, ఆమె ఇంట్లోనే ఉండి ఉంటే, నేనేం చేసినా ఆమె ఇంట్లోనే పడి వుంటుందిలే అని పేట్రేగిపోయేవాడు. ఆత్మవిశ్వాసంతో ఆమె బైటికొచ్చి తన కాళ్లమీద తను నిలబడగలిగింది. ఆమె భర్తొచ్చి పశ్చాత్తాపంతో ఆమెని తిరిగి మళ్లీ తన జీవితంలోకి ఆహ్వానిస్తున్నాడు. నిర్ణయం ఆమెదే వెళ్లాలా, వద్దనేది తనే నిర్ణయించుకుంటుంది."

"నిజం బాబు, మాధవికి ఆశ్రయం ఇవ్వక పెద్ద పొరపాటే చేసాను. తను నా కళ్లు తెరిపించింది. ఇకనుండి నా

బిడ్డలకే కష్టం వచ్చినా అమ్మ మ సుతో ఆదుకుంటాను బాబు!''

"ఇలాగైతే 'వరకట్నం' చావు ం కూడా ఉండవాంటీ. భర్త వేధిస్తే పుట్టింట్లో ఆశ్రం ం ఉండదేమోనన్న భయంతో ఎంతోమంది ఆడపిల్ల ం ఆత్మహత్యలు చేసు కు టున్నారు. మీరు కూడా తగిన ఓదార్పునిస్తే వాళ్ల జీ తం వాళ్లే బ్రతుకుతారాంటీ, మరి కొంతమందికి ఆద ర్శం కూడా అవుతారు''

"నిజం బాబు..నువ్వు చెప్పింది అక్షరాలా సత్యం. ఆడ పిల్లకి పుట్టింటి నుండే వచ్చే ఓదార్పే వెయ్యేనుగుల బలం. ఇది తప్పక నేను నా పిల్లలకి అందిస్తాను. సంఘం నుండి ఎటువంటి వ్యతిరేకత ఎదురైనా ఈ విషయం నేను భరిస్తాను" దృఢ నిశ్చయంతో అంటున్న ఇంద మ్మను ప్రశంసగా మెరుస్తున్న కళ్లతో చూసాడు సారథి

**-కె.లలితా రాజ్ (ఒంగోలు)**

# వ్యక్తిత్వం

నేను రోజూ ఆఫీసుకె ళ్లంటే మా ఇంటి
నుండి బస్టాండ్‌కి ఓ అరమైల దూరం నడవాలి.
'నేను తొమ్మిది గంటలకి ఇ టి నుండి బయలు
దేరి, తొమ్మిదిన్నరకు బస్టాం చేరుకుని తొమిది
న్నరకు అక్కడికొచ్చే బస్సు క్కితే టైం ప్రకారం
తను ఆఫీస్‌కి వెళుతుంది' ఇ ం రోజూ నా క్రమం
తప్పని దినచర్య.

వారం రోజుల నుండి బ ండ్ ఎదురుగా కని
పించే దృశ్యం నాకు చాలా శ్చర్యం కల్గిస్తుంది.
ఎందుకంటే బస్టాండ్ ఎదుర  వేప చెట్టు క్రింద
ప్రభుత్వం వారు అంగవైకల ం ఉన్నవారికి ఇచ్చే
మూడు చక్రాల సైకిల్ పీ ర ఓ యువకుడు
కూర్చుని రకరకాల ప్లాస్టిక్ వైర్స్‌తో అందమైన
బుట్టలు, ప్లాస్టిక్ కుర్చీలు, అ కలు, ఇలా రకరకా
లుగా వస్తువులు తయ ారు
చేయటం, వారం నుండి గ ని
స్తున్నాను.

అతనికి ఓ చేయి ఓ క ు
కూడా లేవు. అతను ఈ అ క
లన్ని ఓ చేతి సాయంతో, న ి
సాయంతో చేస్తున్నాడు. చ ా
మంది అతను తయారు చే న
వాటిని ఎగబడి కొంటున్నారు

నేను కూడా ఓ వైరు బ ుట్ట
తీసుకుందామని అతని దగ్గ కి
వెళ్ళాను. అతను నవ్వు ా
''ఏం కావాలి మేడం ''
అన్నాడు.

ఓ పెద్దసైజు బుట్ట చూపి ి
''ఇది ఎంతకిస్తావ్?'' అడిగా
అతను కాసేపు ఏదో లెక్కి చి
ఇరవై రూపాయలు అవుతుం మేడమ్ అన్నాడు.
''రేటు ఎక్కువగా చెప్తున్న వయ్యా!'' అన్నాను
బేరమాడే ధోరణిలో. 'పదిహేనుకివ్వు''
అన్నాను.

''చదువుకున్నవారు మీరె అలా అంటే ఎలా
మేడమ్. మీరు ఇదే బుట్ట ఏ ూపర్ బజార్‌లోనో
అడిగితే ఖచ్చితంగా ముప్పైకి క్కువుండదు. సరే
తీసుకోండి'' అన్నాడు.

నేను మాట్లాడకుండా బు ట్ట అందుకుని డబ్బు
లిచ్చాను. నిజంగానే నేను ఇదే సైజు బుట్ట సూపర్
బజార్‌లో అడిగితే నలభై చెప్ప ు. అందుకే రెండు
పదులిచ్చి చిల్లరకోసం నిలబడ్డాను.

అతను కాసేపు జేబులన్నీ వెదికి ''చిల్లర లేదు మేడమ్. మీ దగ్గర ఐదు రూపాయలు ఉంటే ఇవ్వండి'' అన్నాడు.

నేను లేదన్నాను. ''సరే రేపు ఇస్తాను రండి'' అన్నాడు.

నేను సరేనని వెనుదిరిగాను. మనసులో ఇక ఆ ఐదు రూపాయల గురించి ఆశ లేదు. ఎందుకంటే అతను తిరిగి ఇచ్చేది లేదు. నేను తీసుకునేది లేదు. అనుకున్నాను. నేను అతని దగ్గిరికి ఆ ఐదు రూపా యల కోసం వెళ్ళలేదు.




ఓ పది రోజులు గడిచాక ఇలాంటి బుట్టే కావా లంటే నేను నా ఫ్రెండ్ కల్పన ఇద్దరం కలిసి అతని దగ్గరకెళ్ళాం.

నన్ను చూసి అతను పలకరింపుగా నవ్వి ''ఏమిటి మేడమ్. నేను మీకు ఐదు రూపాయలు ఇవ్వాలి కదా! మరుసటి రోజు వస్తారని చూశాను. మీరు రాలేదు. పది రోజుల నుండి మీకోసమే ఎదురు చూస్తున్నాను'' అంటూ ఐదు రూపా యల కాయిన్ నా చేతిలో పెట్టాడు.

నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. అతను గుర్తుపెట్టుకుని చిల్లర తిరిగివ్వటం. తర్వాత కల్పన బుట్ట తీసుకుని యాభై నోటు అం చేతిలో పెట్టింది. అతను మిగిలిన డబ్బు ఇవ్వబో తుంటే ''వద్దు ఉంచుకోండి'' అంది. నాకు ఆశ్చర్య మైంది. అది అతని పరిస్థితి చూసి జాలిపడుతో దని.

''ఉంచుకోవటమేమిటి మేడమ్? ఎందుకు అర్థమైంది. మీరు నన్ను చూసి జాలిపడుతున్నారు కదూ! దేవుడు అందరిలా నాకు ఓ కాలు, చేయి ఇవ్వకపోయినా, బ్రతకడానికి ఈ విద్య ఇచ్చాడు. అంతకంటే ఏం కావాలి! నేను అందరిలా హాయి గానే ఉన్నాను. నేను మీ దగ్గర ఇప్పుడు ఈ డబ్బు తీసుకుంటే నాకు నేను ముష్టివాడిలా ఫీలవుతాను. మీరు ఊరికే ఇచ్చే ఈ ముప్పై రూపాయల కంటే నేను కష్టంతో సంపాదించిన రూపాయి విలువే నాకు ఎక్కువ'' అన్నాడతను.

''దయచేసి ముష్టివాళ్ళతో మిమ్మల్ని పోల్చుకోకండి. ఈ రోజుల్లో కాళ్లు, చేతులు బాగా ఉండి, పనులు చేసుకోవడానికి వాళ్ళకి అవకాశమున్నా, కష్టపడి ఎందుకు పని చేయాలనే ఉద్దే శ్యంతో వాళ్ళు అడుక్కు తింటున్నారు. మీకు చెయ్యి, కాలు లేకపోయినా కష్టపడి, వచ్చిన విద్యని ఉపయోగించుకుంటూ సంతృప్తిగా జీవించగలుగుతు న్నారు. మీకు, వాళ్ళకి పోలికే మిటి? ఆత్మవిశ్వాసంతో ఏ పని అయినా సాధించగలమని మిమ్మల్ని చూస్తే అర్థమవు తుంది'' అన్నాను.

''నువ్వు కాదే అలా అనాల్సింది నేను. క్షమించండి ప్లీజ్... మీ గురించి తెలియక మాట్లాడాను'' అంది కల్పన అతని చేతిలో ఉన్న మిగిలిన డబ్బు తీసుకుంటూ.

''అయ్యో..అంతమాట దేనికి?'' అంటూ స్నేహ పూర్వకంగా నవ్వాడు.

నిజాయితీతో కూడిన అతని వ్యక్తిత్వాన్ని మెచ్చుకోకుండా, అభినందించకుండా ఉండలేకపో యాను.

**- యస్.కృష్ణకుమారి**
**(కె.వేమవరం)**